# విభిన్న మనస్తత్వాలు

మలుపు తిరిగాను. వంతెనగాల దూరంలో 'మా యిల్లు' కనిపించింది. చూసినవ్వుకున్నాను.

మీ రెవ్వరైనా గమనించారో లేదో— ఎంత తీవ్రంగా ఆలోచిస్తున్న మనిషినయినా "రెండు రెళ్ళెంత?" అని ప్రశ్నిస్తే అతి తేలికగా "నాలుగు" అని సమాధానమిస్తాడు. "రెండు రెళ్ళు నాలుగు" అనే విషయం, అతని మస్తిష్కంలో జీర్ణించిపోయి, అతని వ్యక్తిత్వంతో కలిసిపోయింది—అనిపిస్తుంది— అతను జవాబిచ్చే ధోరణి గమనిస్తే.

అలాగే, మలుపు తిరగటం, వంతెనగాల దూరంలో మా యిల్లు కనపడటం, దాన్ని చూసి నవ్వుకోవటం, ఇవన్నీ నాకలవాటయి పోయాయి. ఇలా నవ్వుకోవటం అనేది నా స్వభావంలోనే కలిసిపోయింది.

"నేను నవ్వుకున్నాను" అనే విషయంపై ఇంతవ్యాఖ్య చేస్తున్నందుకు—'చాలా గొప్ప పనే చేశావులే!' అని మీరే విసుక్కోవచ్చు. కాని నా నవ్వు సకారణమైనదే. నవ్వదగినంత చిత్రమయినదిగా నాకు కనిపిస్తుంది మా యిల్లు—అంతకంటె విచిత్రంగా కనిపిస్తారు ఇంటిలో నివసించేవారు.

హైదరాబాదులో ఒక ప్రక్కగా వున్న ఖైరతాబాదులో, రెండువందల గజాలభూమిపై 'ధర్మశాల' లాగ కట్టబడిన ఈ ఇంటినుంచి, నెలకు రెండువందల రూపాయలు సంపాదిస్తుంది ఇంటి యజమానురాలు. రెండేసి గదులు పోర్షనుగా చేయబడిన పద్నాలుగు పోర్షన్లలో అకా, బెంగా, పిల్లామేకా కలిసి అరవైమంది ఉన్నారు. గొప్పవాళ్ళమనుకునేవారు, తక్కువవాళ్ళమనుకునేవారూ, ఏదీ అనుకోనివారూ, వేదాంతులూ, దాంభికులూ, కళారాధకులూ ... అన్ని రకాల వారూ వున్నారీ ఇంటిలో.

......ఒక చిన్న కాలవనంటి పెద్ద మురుగు కాలవ దాటి ఇంటి ఆవరణలో ప్రవేశించాను. 'నల్లా' (కుళాయి) దగ్గర నీటుపట్టి వెంకటేశంగారు "సరిగమ" లను సాధకం చేస్తున్నారు.

నన్ను చూసి "ఓహో, శేఖరమా! కాలేజీనుంచా, యేం?" అన్నాడాయన.

"ఔను సార్" అన్నాను నేను.

"సంగీతమునకు సమయము కావలెనా?" అని పాడి, క్షణం ఆగి "సంగీతము చాలా లోతయినదోయ్, ఏమంటావ్?" అన్నాడు.

"ఔను, సార్! చాలంగానే," అన్నాను నేను.

ఈ వెంకటేశం అనబడే పెద్దమనిషికి సంగీతపు పిచ్చి ఎక్కువ. అసలు ఆయన పుట్టగానే 'శర' మని ఏడవటానికి బదులు, సరిగమల్లో ఏడిచాడట. ఇల్లా అని వాళ్ళ నాన్న చెప్పిందని ఆయన చెప్పేవాడు. సంగీతం కోసం ఆయన నిజామాబాద్ నుంచి హైదరాబాదుకు బదిలీ చేయించుకు వచ్చాడు. సాయంత్రంపూట హిమాయత్ నగర్ లో వున్న "ఇన్‌స్టిట్యూషన్" లో సంగీతం నేర్చుకుంటున్నాడు. శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటున్న కొద్దీ ఆయన కాపిచ్చి ఎక్కువ కాసాగింది. పెలరోజుల క్రితం 'సరిగమలు' పాడుకుంటూ, పబ్లిక్ గార్డెన్స్ దగ్గర సైకిలు తొక్కుకుంటూ

### "ఉత్తరాది"

వస్తున్నాడు. సంగీత సాధనలో సైకిలు తొక్కుతున్న విషయం మర్చిపోయాడాయన. ఆవేశం ఎక్కువ కావటంచేత త్యాగయ్యగారి అనుభూతుల్లో కలిసిపోయాడు. అంతే! ఆయనచేతులు సంగీతానికి అనుగుణంగా తిరగసాగాయి. బుద్ధిలేని సైకిల్ చక్రం (ముందరది) దానంతటది వెళ్ళి 'పేవ్ మెంట్' ను గ్రుద్దుకొంది. ఆయన ముఖం కొట్టుకపోయింది. బాగా రక్తం కారిపోయింది.

'చావుతప్పి కన్ను లొట్టపోయిం' దన్నట్టుగా, కొంచెంలో తప్పిపోయింది కాని కన్నుగిరిపోను...'కన్ను' మాటలా వుంచండి, అసలు ప్రాణమే ఎగిరిపోను... అదృష్టవశాత్తూ ఈయన 'ఇటు' ప్రక్క పడిపోయాడు కాని 'అటు' ప్రక్క పడితే— త్యాగయ్యగారి అనుభూతిలోనే కాదు త్యాగయ్యగారిలోనే కలిసిపోయుండేవాడు...అప్పుడే 'డబుల్ డెక్ బస్' అట్లా పోయింది.

ఏదీ మాటాడకపోతే బాగోదని, "ఏం సార్! వంట అయిపోయిందా?" అని అడిగాను. ఆయన వంటరిగాడు. పైగా వచ్చే ఎగ్. జి. బో. అందుచేత వంట మానుకుంటున్నాడు.

"రెండుపూటల కెవరి పాడుచేస్తే నే నానుగా," అన్నాడాయన. "ఏమి వంటో నయ్యా, చాలా విసుగొస్తోంది."

ఆయన చెప్పిన ప్రతిదానికి 'అవును సార్!' అనటం నాకలవాటు, ఈసారి ఆ మాటతో పాటు సానుభూతితో పెదవులు చప్పరించాను.

ఆయన వేదాంతం కూడా మొదలుపెట్టాడు—"శేఖర్ చాలా 'మిజరబుల్' గా వుందనుకో! 'లోన్లి లైఫ్' కూడా ఒక లైఫేనా!...ఎవరో ఒక 'కంపేనియన్' వుండాలి. ఏమంటావ్! ఆ విధిలో త్వరగ నేనే దీపం ఇంట్లోనే తగలేస్తాం" అన్నాడాయన.

ఈయన కేమన్నా సంగీతపు పిచ్చితోపాటు 'కంపేనియన్' పిచ్చికూడా పట్టుకుంది.

నేను పెదవులు బిగించిన్నాను. "మళ్ళీ పెళ్ళయ్యమని నాన్నగారికి ఉత్తరం వ్రాశాయండి" అన్నాను.

ఆయన పకపక నవ్వాడు. ఉత్త అమాయకుడు.

"అప్పుడు గాని దారిలో రంగయ్యగాని, చాదరోగాని కనిపించారా?" అని అడిగాడు.

"లేదు సార్" అని జవాబిచ్చి లోపలికి నడిచాను. రంగయ్య అంటే ఒక కిరాణా కొట్టుయజమాని. అక్కడున్న వాళ్ళల్లోకెల్లా పక్కన ఉన్నవాడు కాబట్టి బెక్కు ఎక్కువ అరవై మందిలో మాతనతో సమానమైనవాడు లేడని అతని ఉద్దేశ్యం. చాదరి నిజంగా తెలివయిన వాడే కాని చవ్వ లేదు. అందుచేత బంగారానికి కావు అబ్బలేదు. ఒకళ్ళ జోలికిపోడు, తనజోలికి వస్తే వూరుకోడు.

అందరూ విచిత్రమైన మనుష్యులే!

## 2

మేం ఉండే ఇల్లు దీర్ఘచతురస్రంగా వుంటుంది. మధ్యని అరు బయలు. నాగది పైకి వెళ్ళటానికి ముందు ఒక సమూహం దాట వలసివుంటుంది.

వెంకటేశంగారితో మాట్లాడటం పూర్తికాగానే నాగదివైపు నడిచాను. సమూహంలో



గంగిరెద్దు

చిత్రకారుడు : వెల్లటూరి పూర్ణానందశర్మ.

# ★ విభిన్న మనస్తత్వాలు ★

అడుగుపెట్టగానే నాకళ్ళ కెదురుగా కనిపించిన సన్నివేశాన్ని నమ్మలేకపోయాను.

ఎదురుగా రెండుకుర్చీలు. ఒక దాంట్లో దొరస్వామికూర్చున్నాడు నెత్తి టోపీపెట్టుకుని, రెండవదాంట్లో ఒక అమ్మాయి కూర్చునివుంది. ఆమె పెళ్ళి దుస్తుల్లోనే వుంది. ముఖం అసలు కనిపించనంత క్రిందికి దించి వేసుకునివుంది. వారికి ఎదురుగా పరచిన జంబుఖానా మీద ఇరవై ముప్ఫై మంది ముత్తయిదువలు కూర్చునివున్నారు. ఇద్దరు స్త్రీలు మంగళహారతి పళ్ళెంపట్టుకుని ఏవో పాటలుపాడుతున్నారు.

నేను నిశ్చబ్దంగా నిట్టూర్చాను. గుండె బరువెక్కినట్టయింది. వాళ్ళు పాడుతున్న మంగళహారతి పాటలు చాలా 'బిటర్'గా వినపడుతున్నాయి. బరువుగా అడుగులు వేసుకుంటూ నా గదిదగ్గరకు వెళ్ళి, తలుపుతీసి, లోపలికివెళ్ళి, తిరిగి తలుపులు వేశాను...."ఆ గంథం రాములమ్మకి కూడా రాయండి. గామెక్కూడా తొరలో లగ్గం పడుద్ది" అన్న 'పెళ్ళికొడుకు' మాటలికి నా ఒళ్ళు విహ్వలభావంతో జలదరించింది.

...ఏడాదిక్రితం మాట. నేను కాలేజీలో క్రొత్తగా జాయిన్ అయాను. అమ్మా నాన్నా అంతా పల్లెటూర్లో వుండేవారు. అందుచేత హాస్టల్లో వుందామనుకుంటే, కాలేజీ చిన్నది కావటంచేత వసతిసౌకర్యం లేకపోయింది. అందుచేత విడి గదులకోసం వెతకటం ప్రారంభించాను. కాలేజీకి దగ్గరలో, తక్కువఅద్దెలో, సౌకర్యంగావుండే 'గది' లేక 'గదుల' కోసం అన్వేషించ సాగాను.

ఒకరోజున ఒక స్నేహితుడు కొత్తవాడులో రెండుగదులు ఖాళీగా వున్నాయని చెప్పాడు. ఆసాయంత్రం అతనూ నేనూ ఆ ఇల్లు చూడటానికి వెళ్ళాం. ఇంటి యజమానురాలు గదులు చూపించింది. అద్దె మరీంత ఎక్కువ కాదు. అందుకని వెంటనే ఒప్పేసుకున్నాను.

అద్దె ఎడ్వాన్సు చెల్లించి వస్తూంటే నా గదికి ఎదురుగావున్న మరొక పోర్షను గది తలుపులు తాళం వేయబడివున్నాయి. "ఆ తాళం వేసివున్న గదికూడా అద్దెకుఇస్తారా?" అని అడిగాను..."అది అద్దెకిచ్చేది కాదయ్యా! అందులో దొరస్వామి ఉంటున్నాడు" అందామె.

ఆ గదితలుపులకు తాళం వేయబడివుంది. కాబట్టి దొరస్వామి వంటరిగాడనీ...ఆఫీసుకు పోయేటప్పుడు తాళం వేసుకుపోయి వుండివుంటాడనీ అనుకొన్నాను. కాని, ఆ యింటిలో ఆ చీకటికొంపలో మూడు ప్రాణాలు బంధింపబడి వున్నాయని కానీ, అందులో రెండుప్రాణులకు సూర్యరశ్మి అన్నది సోకి ఎన్నోరోజులయివుండివుంటుందని కానీ ఊహించలేక పోయాను.

## 3

దొరస్వామిలాంటి వ్యక్తులు ఈ ఇరవై

లోకంలో ఉన్నారంటే నమ్మలేం. అయితేనేం! నటి ఘోరకలి! అంచేత అలాంటి మనుష్యులున్నారేమో!

దొరస్వామిని చూస్తుంటే వికటాట్టహాసాలు చేసే సినిమా విలన్ జ్ఞాపకం వస్తూంటాడు. అతని ముఖంలో క్షుద్రతా, హీనత్వమూ, అసంస్కారిత్వమూ కొట్టొచ్చినట్టు కనబడతాయి.

అతనికి సుమారు ముప్ఫై అయిదేళ్ళుంటాయి. మనస్సులో గల కౌటిల్యమంతా ముఖంపై కనిపిస్తూంటుంది. అతనికి ఆరేళ్ళ క్రితం మొదటి పెళ్ళి అయింది. పెళ్ళయిన ఏడాదికి పుత్రుడు కూడా జనించాడు. దొరస్వామి కొడుకు పుడుతూనే తల్లి ఆరోగ్యాన్ని లాగివేసికొన్నాడు. అప్పటి నుంచి ఆమె రోగాలతో తీసుకుంటూనే వుంది. మొదటిభార్య రోగిష్ఠి కావటంచేత రెండో పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి అయిన ముహూర్తం నుంచి అత్తమామలని కాని, బావమరుదులని కాని గుమ్మం తొక్కనివ్వలేదట. అందుచేత ఈ రెండవ భార్య తన పుట్టింటి వాళ్ళతో సంబంధబాంధవ్యాలు పూర్తిగా త్రెంచి వేసుకోవలసి వచ్చింది. 'కాపరాని' కొచ్చిన తరువాత ఆమె 'పుట్టింటికి' వెళ్ళలేదు. ఆమె తల్లిదండ్రులు గర్భదరిద్రులు. పైగా ఎవరో 'పెద్దలు' మోసపు మాటలు చెప్పి ఆ అమ్మాయిని ఈ దొరస్వామి చేతిలో పెట్టించారు. అందరికీ వివాహమనేది ఆనందదాయకమయినదయితే, ఈ యిద్దరిస్త్రీలకు అది మరణంకంటె ఘోరంగా తయారయింది.

పెద్దభార్య రోగంతో తీసుకొంటూంటే ఈ రెండవభార్య ఇంటిలోని పనులు చక్కబెట్టేది. ఈ యిద్దరూ గుమ్మందాటి బయటకు రాగా నేనెప్పుడూ చూడలేదు. కుళాయి దగ్గరనుంచి నీళ్ళు దొరస్వామే పట్టుకెళ్లి ఇంటిలో పోసుకుంటూండేవాడు.

ఆ పెద్దమనిషి ఆఖరికి కొడుకుని కూడా బయటకు రానిచ్చేవాడుకాడు. ఎప్పుడూ నీడల్లో వుండటమే ఆ కుర్రవాడికి అలవాటయి వుండటాన, పొరుగులోకి వస్తే, గుడ్లు మిటకరించి చూసేవాడు. తండ్రి సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చి తలుపుతీసినప్పుడు, ఆ కుర్రవాడు ఇవతలకొచ్చి, ఆడుకొనేందుకు సిద్ధపడేలోగానే. అతను (అంటే దొరస్వామి) "బాబూ! కమిన్" అనేవాడు ఇంగ్లీషులో.

ఇది నేను ఇరుగుపొరుగు వాళ్ళ దగ్గరనుంచి గ్రహించింది. ఇంక నాకు తెలిసిన కథని కూలంకషంగా చెప్పేస్తాను.

నేనాయింట్లో ప్రవేశించిన తరువాత సంవత్సరం నాటి. ఒకరోజు నాగదిలో కూర్చుని "ఎకనామిక్స్" చదువుకుంటున్నాను. ఎదురింట్లోనుంచి ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు ఘొల్లున ఏడుస్తున్నట్టు వినిపించింది. బయటకువచ్చి చూశాను... మొదటిభార్యకు ప్రాణంమీదకు వచ్చింది.... ఆమెతల్లి వచ్చి ఏడుస్తోంది... డాక్టరు పెదవి విరిచాడు.

రెండుమూడు రోజుల తర్వాత దొరస్వామి మొదటిభార్య అతని అసంస్కృత సంకుచిత కఠినహృదయానికి బలిఅయిపోయింది. అతనికొడుకు తల్లిలేనివాడయ్యాడు.

అక్కడితో ఒక 'చాప్టర్' 'క్లోజ్' అయింది.

## 4

దొరస్వామి మొదటిభార్య మరణాన్ని గురించి, రెండవభార్య తండ్రికి ఎవరో చెప్పారుట. చెల్లెలెలావుందో చూసిరమ్మని కొడుకును పంపించాడాయన. అతను వచ్చినప్పుడు మామూలుగానే తలుపులు తాళం వేసి వున్నాయి. ప్రక్కింటాయన్ని వాళ్ళ బావా - చెల్లెలూ కలిసి ఎక్కడికెళ్లారని అడిగాడు. ప్రక్కింటాయన విరసంగా జవాబిచ్చాడు—వాళ్ళ బావా చెల్లెలూ 'కలిసి' వెళ్లలేదనీ, వాళ్ళబావ 'దఫ్తర్'కు పోయాడనీ, చెల్లెలు ఇంట్లోనే వుందనీ. అతనికి తన బావగారి 'ప్రతాపం' తెలియనట్టుంది-ఆశ్చర్యపోయాడతని మాటలు విని. ప్రక్కింటాయన సంగతంతా చెప్పి, నిష్ఠూరంగా అన్నాడు, "ఎంత డబ్బులేని వాళ్ళయినా కన్నకూతురి కష్టసుఖాలు చూడటానికైనా వస్తూపోతూంటారు. మీరు అదీచేయలేరా?" అని.


ఆ పల్లెటూరివాడి రక్తం వేడెక్కింది. అతను తలుపుదగ్గరగావెళ్ళి 'అమ్మాయీ!' అని పిలిచాడు. లోపలినుంచి "అన్నయ్యా!" అని వినిపించింది.

"అవును నేనేనమ్మా! వస్తున్నాను. తలుపు తెరుస్తానుండు" అన్నాడు అన్నయ్య.

ప్రక్కవాళ్ళింటిలోంచి సుత్తి అడిగి పట్టుకు వచ్చాడు. ఒక్కదెబ్బతో గొలుసుతోసహా తాళం వూడివచ్చింది. తలుపులు తెరుచుకున్నాయి.

"అన్నయ్యా!" అంటూ చెల్లెలు వచ్చి మీదపడి, వెక్కివెక్కి ఏడవసాగింది. ఆమె ఏడుపులో అతనికి భాషాతీతమయిన బాధలన్నీ వినిపించాయి. అతనిలో భ్రాతృప్రేమ పొంగిపొరలింది. అతని కళ్లవెంబడి కూడా నీళ్ళొచ్చాయి. "భయపడకమ్మా! నేను వచ్చానుగా. మరేం భయంలేదు" అన్నాడు.

తరువాత అన్ని బాధలూ ఆమె అతనితో మొరపెట్టుకుంది... ఈరకమైన జీవితంకంటే 'చావు' ఆనందదాయకమైనదైనా, చావుకంటే ఆనందదాయకమైన జీవితంకోసం ఆమె ఎదురుచూస్తోంది - చావలేక...అందుకోసమని అన్నయ్యతో మొరపెట్టుకుంది. అతన్ని ప్రశ్నించింది. "నన్నిక్కణ్ణుంచి తప్పిస్తావా? లేక చావమంటావా?"

# తరచుగా మూత్రం వెలువడుచున్నదా?

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజొకారోజు మృత్యువుకు అపన్నుని చేయుచూ [illegible] లకు యిచ్చగించకుండుట, నరములో నొప్పి, చూపు మాంద్యము, కొండల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు ఎండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.


"వీనస్ ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. మూత్రములో పంచదార, పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయములో, సుఖముగా, సులికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర: 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A. P. W.)

P- O. Box No. 587, Calcutta.





## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధి కల్గించును 20 రు. డబ్బి రు 3-4-0. పోస్టేజి రు.1-1-0.

పి. వి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.


# ★ విభిన్న మనస్తత్వాలు ★

సాయంత్రం అయిదయింది. దొరస్వామి సరాసరి ఇంటికి వెంచేశాడు. అలవాటు ప్రకారం తాళంచెవులకోసం జేబులో చేయి పెట్టాడు. తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆశ్చర్యపడ్డాడు. ఇంటిలో బావమరిది కనిపించాడు. అతన్ని చూసి పలకరింపుగా నవ్వగలిగాడు: "ఎప్పుడొచ్చావ్" అన్నాడు.

"ఒకటికొట్టంగా" అన్నాడు బావమరిది.

"తాళంచెవు లెక్కడివి?" అని రెండవ ప్రశ్న ప్రశ్నించి, కుర్చీలో కూలబడుతూ "సో-కాల్డ్" భార్యకేసి తిరిగి "మంచినీళ్ళు పట్టుకురా!" అని ఆజ్ఞాపించాడు.

"పగలకొట్టాను."

అసంగతి ముందే గ్రహించాడు దొరసామి. నిష్ఠూరంగా అన్నాడు "మర్యాదలు తెలిసేడిసేగా పల్లెటూరి బైతులకి... మంచినీళ్ళంటే నీక్కాదూ..."

ఆమె మంచినీళ్ళు తీసుకు రావటానికి ఉద్యుక్తురా లయింది. "ఆగు" అనే పొలికేక విని ఆగిపోయింది.

బావమరిది ముఖమంతా ఎర్రబడిపోయింది అతను కుడిచేతి గుప్పిలిబిగించి ముందుకు వస్తూ "ఎవర్రా పల్లెటూరి బైతులూ..." అంటూ ఎడంచేతితో దొరస్వామి మెడదగ్గర 'కాలర్' పట్టుకుని పైకెత్తుతూ ముఖం మీద ఒకగుద్దువేశాడు. బావమరిది మళ్ళీ కాలర్ పట్టుకుని పైకెత్తి మరోకసారి చరిచాడు— "ఎంతమంది ఆడవాళ్ళని చంపుతావురా, రాక్షసుడా!" అంటూ.

దొరస్వామి కొడుకూ, అతని భార్యా ఒకమూలగా బొమ్మల్లాగా నుంచుండిపోయారు. అతని కొడుక్కయితే అసలేమీ అర్థంకాలేదు.

దెబ్బకి దెయ్యం జడిసిందికాని, గొప్పలు మాత్రం మానలేదు. "నా యింటికొచ్చి, తాళం పగలకొట్టి నన్ను ఖూనీచేస్తామనుకుంటావు, ఛీ! పోలీసులకి రిపోర్టిచ్చి నిన్నేం చేస్తానో చూడు" అన్నాడు అతను.

"నీకు చేతనొచ్చింది చేసుకో, పో!" అన్నాడు బావమరిది. "రా! చెల్లీ, పోదాం!" అన్నాడామెకేసి తిరిగి. చెల్లెలు అన్నయ్యకేసి నడిచింది.

దొరస్వామి త తె త్తి "ఎక్కడికే?" అన్నాడు.

"నోరెత్తావంటే మూతి నిరగ్గొడతా!" జవాబిచ్చినవాడు బావమరిది. "అది ఇంక నీ సొమ్ము కాదు. అంచేత నోరు మూసుకో...దాన్ని మా వూరు తీసుకు పోతున్నా...మళ్ళీ నువ్వుగాని అక్కడ కనిపించావో కాళ్ళు, చేతులూ, మెడా విరగ్గొట్టి పూడ్చిపెడ్తా. ఖబడ్దార్" అన్నాడు అతని బావమరిది.

"మళ్లీ వచ్చి కాళ్ళు పట్టుకున్నా ఇంట్లోకి రానిచ్చేదిలేదు...అది చూసుకు మరీ పో!" అన్నాడు భర్త.

దొరస్వామి ఊహాశక్తి చూసి అంత కోపంలోనూ నవ్వు వచ్చింది బావమరిదికి. "మళ్ళీ నీ యింటికొచ్చి కాళ్లపట్టుకుంటాట్రా, లుచ్ఛా!" అన్నాడు.

ఇక్కడితో దొరస్వామి జీవితంలో రెండవ "చాప్టర్" "క్లోజ్" అయింది.

## 5

నేను మొదట చెప్పిన సన్నివేశమే మూడవ "చాప్టర్"కు మొదలు.

గదిలోకివచ్చి కూర్చోగానే నా ఆలోచనలు దొరస్వామిపై మళ్లాయి. విచిత్రమయిన మనిషతను...అతని విచిత్ర ప్రకృతి ఇదివరకే ఇద్దరి స్త్రీల జీవితాలని నాశనం చేసింది.

ఇప్పుడు మరోక జీవితాన్ని నాశనం చేయటానికి సిద్ధపడుతోంది...ఈ అమ్మాయి ఎవరోకాని ప్రపంచంలో దౌర్భాగ్యురాళ్లలో దౌర్భాగ్యురాలుగా కనిపిస్తోంది...

ఆ అమ్మాయి తల్లితండ్రులు అసలా పెళ్ళి ఎలా చేయగలిగారు?...వాళ్ళకు దొరస్వామి ప్రకృతి తెలియదా?...లేక వాళ్ళుకూడా అల్లాంటివాళ్ళేనా ... లేకపోతే "అనాథ" (క్షమించాలి!) అయిన ఆమెను ఏ మేనత్తో, ఏ బాబాయో పెంచి, ఆమెను "సనాథ"గా చేసి, తద్వారా ఆమె "పీడ విరగడ" చేసుకొనేందుకు ఈ పెళ్ళి చేశారో?...

ఎవరు చేసినా, ఆమె జీవితాంతమూ నరకాన్ని అనుభవించాలికదా, పాపం...అనిపించింది నా మనస్సుకి.

ఇక్కడ నా గురించి నేను చెప్పకోవలసివుంటుంది...ఈ రచనలో నా ఉద్దేశ్యం విభిన్న మనస్తత్వాలను విశదీకరించటం కాదు విమర్శించటం అంతకన్నా కాదు. అది నాకు సాధ్యాతీతమయినపని అని నాకు తెలుసు. అంతకంటె మనుష్యుల హృదయానుభూతులు (ముఖ్యంగా నాలాంటి మనుష్యుల) ఎంత చంచలములో చూపుదామని.

దొరస్వామి మూడవభార్యగా పరిగణింపబడుతున్న ఆ 'అమ్మాయి'పై నాకు 'కొండంత' సానుభూతి కలిగింది. నా ఊహాశక్తి ఆమె నికృష్టమయిన భవిష్యజ్జీవితాన్ని ఊహించటంలో ఎంతవరకూ వెళ్ళగలదో అంతవరకూ వెళ్ళింది. ఆమెను ప్రపంచంలో అందరికంటె దౌర్భాగ్యురాలుగా ఊహించు

కాని, తత్ఫలితంగా కలిగే అనుభూతిని, నా సానుభూతిని కానుకగా తీసుకున్నాను. అందుకనే నేను ఈనాడు నిజంగా సిగ్గు పడుతున్నాను.

ఒకనాటి సాయంత్రం, దొరస్వామి, అతని కొడుకూ మరొక స్త్రీ ముగ్గురూ తలుపులు తాళాలు వేసుకొని ఎక్కడికో పోతున్నారు. చూడగానే ఆమె, అతను మొన్ననే పెళ్ళాడిన స్త్రీ అనిగ్రహించాను.

చిత్రమేమిటో కాని, ఆమె ముఖం చూడగానే నాలోని సానుభూతి అంతా ఏ ఏటి వరదలో కొట్టుకు పోయినట్లయింది. అరె! ఈ ముఖం గురించేనా నేను ఇంత ఆలోచించింది అని అనుకున్నాను. నేను నా ఊహాలోకంలో సానుభూతి అర్పించిన ఇరవైయేళ్ళ సుకుమారికీ ఈమెకీ ఎక్కడా పోలిక లేదే!... ఈమెకి ముప్ఫై ఏళ్ళుంటాయి. నల్లగా ఉంటుంది. అందమైనది కాదు, సుకుమారి అంతకంటె కాదు. ఆమె అనాకారి కాకపోయినా, ముఖంపైని గల పొక్కులు ఆమెని అనాకారిగా చేశాయి. అనాగరికత ముఖంపై కనిపిస్తోంది......

ఈ 'నూతన వ్యక్తి' రాకతో దొరస్వామి జీవితంలో కూడా మార్పువచ్చింది. ఆఫీసుకు పోయేటప్పుడు తలుపులు, తాళాలువేసే వాడు కాదు... వాళ్ళ "బాబూ"ని బడిలో వేశారు... వీధిలో పిల్లలతో ఆడుకో నిస్తున్నారు.

రెండుమూడు సార్లు నాకు పబ్లిక్ గార్డెన్స్‌లో వాళ్ళుముగ్గురూ కలిసికను పించారు. నా 'ఇంటర్' పూర్తికాగానే నేనా 'రూం' విడిచివేశాను. కాని ఇప్పటికీ వాళ్లు నాకు సినిమాహాల్స్ దగ్గర, పబ్లిక్ గార్డెన్స్‌లోనూ కనిపిస్తూంటారు.

నాకిదే ఆశ్చర్య మనిపిస్తుంది. అనాకారి అసుకుమారీ అయిన ఈ స్త్రీ హృదయ విహీనుడయిన ఈ వ్యక్తిలో మార్పెలా తీసుకురా గలిగింది? అతనిలో మార్పుకు కారణం ఆమెయా? లేక పరిస్థితులా?


అన్నిటికంటె ఆశ్చర్యకరమైన విషయాన్ని చెపుతాను.

దొరస్వామికి మూడో భార్య, పెళ్ళికి ముందు 'అపరిచిత' కాదట. అంతకుముందే అతను ఆమెను "ఉంచుకున్నాడట."

ఈవిధంగా అతనుపేరు పడని సంస్కారి కూడా అయాడు.

ఆమెకు ఏ విధమయిన సానుభూతులు అవసరము లేనట్టుంటుంది. ఆనందమయ జీవితాన్ని గడుపుతున్నట్టుంటుంది. ★


[illegible] గ్రాము: CONCERNS
స్వతంత్ర ఎంటర్‌ప్రైసెస్.
టైప్‌ఫౌండర్సు & బ్లాక్‌మేకర్సు.




బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ-2.

NVKR-VJA

ఫిలిప్స్ 4-ట్రాన్సిస్టర్
హియరింగ్ ఎయిడ్స్


ఇది వినుటకు సహాకారము ఉపయోగించువారికి ఇదొక వర ప్రసాదము. నేను-ధ్వని లేకుండా వుండుట, గట్టిదనము, మన్నిక ముగింపు, నమ్మకము, ధీవి, నిర్మాణమందలి ముఖ్యాంశములు


గుణములు!

- అనుకూలముగా అమర్చబడదగు క్లిప్
- బ్యాటరీ ఖర్చు తక్కువ
- స్పష్టమైన ధ్వని శ్రవణత
- నమ్మకముగా పనిచేయుట
- స్వయంగా అమర్చుండుట
- నిశ్శబ్దంగా వినిపించుట
- తక్కువ ఖర్చు

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్. PSPI-48/57[illegible]

ప్రఖ్యాతిగాంచిన ఫ్యాన్ బ్రాండ్
ఫ్రూటాల్ & మామిడి పండ్లరసము
స్క్వాష్‌లు, సిరప్‌లు, జామ్‌లు, పైనాపిల్ & మామిడి పండ్ల ముక్కలు ఎల్లప్పుడు వాడండి.
స్వచ్ఛమైన వెన్నకాచిన నెయ్యికూడ దొరుకును.
ది ఇండియా కానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
విజయవాడ—2.
హైదరాబాద్ ఎగ్జిబిషన్‌లో మా స్టాలు నెంబర్సు: 185 నుండి 189 వరకు

Publicity Arts